జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 28 | జనవరి | 2026 ◆ పేజీలు : 4



# ఇల్లందు డిఎస్పి గా వెంకన్న బాబు



**ఇల్లందు, జనవరి 27, ప్రజాజ్యోతి:** ఇల్లందు డిఎస్పీగా యు. వెంకన్న బాబును నియమిస్తూ మంగళవారం పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తరులను జారీ చేశారు. గత 2 రోజుల క్రితం ఇల్లందు డిఎస్పీగా సారంగపాణిని నియమించడం జరిగింది. పోలీసు ఉన్నతాధికారులు మరోమారు ఇల్లందు డిఎస్పి గా ఇంటిలిజెన్స్ డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న యు వెంకన్న బాబును బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. నూతన డిఎస్పీగా యు వెంకన్న బాబు మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. బాధితులు నేరుగా పోలీస్ స్టేషన్ వెళ్లి నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.



# అధిక లోడుతో...

# ప్రాణాపాయం


2 లో..

**- రోడ్డు ఎక్కుతున్న ఓవర్ లోడ్ ట్రాక్టర్లు..!**

**- మైనర్లు సైతం డ్రైవర్లే...అడుగడుగునా ప్రమాదాలే..**

బూర్గంపహాడ్ మండల పరిసర ప్రాంతాలలోని ప్రజల ప్రాణాల పరిస్థితి బయటికి వెళ్తే గాలిలో దీపంలో కనిపిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో ఐటిసి పేపర్ బోర్డు కర్మాగారానికి ముఖ్యమైన ముడి సరుకుగా జామాయిల్, సుబాబుల్ కర్రను వినియోగిస్తారు. ఈ నేపథ్యంలో ఐటీసీ కర్మాగారానికి అధిక మొత్తంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల నుండి కొందరు రైతులు, దళారులు కర్రను రవాణా చేస్తుంటారు. ఈ కర్ర రవాణా చేస్తున్న వాహనాలు ఓవర్ లోడ్ చేయడమే కాకుండా మితిమీరిన వేగంతో రోడ్లపై విన్యాసాలు చేస్తూ వెళ్తున్నాయి. బూర్గంపహాడ్ మండలంలోని ప్రజలు ప్రధాన రహదారులపై ప్రయాణించాలంటే అమ్మో కర్ర ట్రాక్టర్లు అంటూ భయపడాల్సిన దుస్థితి స్థానికంగా నెలకొంది.

● బూర్గంపహాడ్, ప్రజాజ్యోతి



# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 27: ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల

మిగతా 2 లో...

# ఐదు కిలోల ఐఈడీ బాంబు నిర్వీర్యం

**చర్ల, జనవరి 27: (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని దక్షిణ బస్తర్ దంతేవాడ జిల్లాలోని బార్సూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుఫా గ్రామంలోని అటవీ కొండ ప్రాంతంలో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ లో భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయి. మావోయిస్టులు దాచిపెట్టిన ఐఇడి పేలుడు డంప్ ను ఉమ్మడి భద్రతా దళాలు స్వాధీనం చేసుకుని సురక్షితంగా నిర్వీర్యం చేశాయి. ఈ ఆపరేషన్ ఈ ప్రాంతంలో నక్సల్ కుట్రను సకాలంలో భగ్నం చేసింది. ఈ ఉమ్మడి ఆపరేషన్ ను యంగ్ ప్లాటూన్/195 బెటాలియన్ సిఆర్ పిఎఫ్, సిఆర్ పిఎఫ్ కు చెందిన బాంబు డిస్పోజల్ స్క్వాడ్ (బిడిడిఎస్) మరియు బార్సూర్ పోలీస్ స్టేషన్ బృందం నిర్వహించాయి. గుఫా గ్రామ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఐఇడిని నాటుతున్నారని సిఆర్ పిఎఫ్ లోని పోల్సెంట్ సిజి సెక్టార్ నుండి అందిన ఖచ్చితమైన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ మొదలుపెట్టారు . దంతెవాడ పోలీసు సూపరింటెండెంట్ గౌరవ్ రాయ్

మిగతా 2 లో...



# ఇల్లెందులో మున్సిపల్ "పోల్" కు సర్వం సిద్ధం

- నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ



**ఇల్లెందు, జనవరి 27, ప్రజాజ్యోతి:** రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీ, 7 కార్పొరేషన్ లో ఎన్నికల నిర్వహణకు మంగళవారం ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 28 నుండి 30 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 1 నుండి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉండనుంది. ఫిబ్రవరి 11న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించి, 13న కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఫిబ్రవరి 14నుండి ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లలో కొత్త పాలకవర్గాలు కొలువుతీరనున్నాయి. ఇల్లందు మున్సిపల్ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఎన్నికలకు 9 మంది రిటర్నింగ్ అధికారులను నియమించగా, నామినేషన్ల స్వీకరణకు ఇల్లెందు మున్సిపల్, ఎంపీడీఓ, పంచాయతీరాజ్ కార్యాలయాలలో సిద్ధం చేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. కాగా ఇల్లందు మున్సిపాలిటీలో 33,723 ఓటర్లలో పురుషులు 16,122, మహిళలు 17,497, ఇతరులు 4గురు ఉన్నారు. 24 వార్డులలో 52 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి





(మొదటి పేజీ తరువాయి... )

సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ కు ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు,అశ్వరావు పేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధి లో 24 వార్డ్ లకు ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి ,, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎన్నికల నోడల్ అధికారులు బాబురావు, త్రినాధ్ బాబు, రమేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అధిక లోడుతో... 2 లో.. ప్రాణాపాయం

**- రోడ్డు ఎక్కుతున్న ఓవర్ లోడ్ ట్రాక్టర్లు..!**

**- మైనర్లు సైతం డ్రైవర్లే...అడుగడుగునా ప్రమాదాలే..**

**బూర్గంపహాడ్ మండల పరిసర ప్రాంతాలలోని ప్రజల ప్రాణాల పరిస్థితి బయటికి వెళ్తే గాలిలో దీపంలో కనిపిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో ఐటిసి పేపర్ బోర్డు కర్మాగారానికి ముఖ్యమైన ముడి సరుకుగా జామాయిల్, సుబాబుల్ కర్రను వినియోగిస్తారు. ఈ నేపథ్యంలో ఐటీసీ కర్మాగారానికి అధిక మొత్తంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల నుండి కొందరు రైతులు, దళారులు కర్రను రవాణా చేస్తుంటారు. ఈ కర్ర రవాణా చేస్తున్న వాహనాలు ఓవర్ లోడ్ చేయడమే కాకుండా మితిమీరిన వేగంతో రోడ్లపై విన్యాసాలు చేస్తూ వెళ్తున్నాయి. బూర్గంపహాడ్ మండలంలోని ప్రజలు ప్రధాన రహదారులపై ప్రయాణించాలంటే అమ్మో కర్ర ట్రాక్టర్లు అంటూ భయపడాల్సిన దుస్థితి స్థానికంగా నెలకొంది.**

● బూర్గంపహాడ్, ప్రజాజ్యోతి

ఈ విధంగా ఓవర్ లోడ్ కర్ర ట్రాక్టర్లు రోడ్లపై రయ్ రయ్ అంటూ దూసుకు వెళ్తున్నప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సైతం కర్ర ట్రాక్టర్లు రోడ్డు ప్రమాదానికి గురి కాగా పలువురు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు లేకపోలేదు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు చేసే అధికారులకు ఇప్పుడు రోడ్లపై తిరుగుతున్న ఓవర్ లోడ్ ట్రాక్టర్లు కనిపిస్తలేవా..? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఓవర్ లోడ్ ట్రాక్టర్లను విచ్చలవిడిగా రోడ్లపై తిరిగేందుకు అధికారులు ఏమైనా అనధికారిక అనుమతులు ఇచ్చారా అంటూ కొందరు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓవర్ లోడ్ ట్రాక్టర్ల వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత అధికారులు తీసుకుంటారా..? అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఓవర్ లోడ్ ట్రాక్టర్ల వలన రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడే కంటే... ముందస్తు చర్యలు చేపట్టడం వలన రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని స్థానికులు అధికారులను వేడుకుంటున్నారు.

### మైనర్లు సైతం డ్రైవర్లే... అడుగడుగునా ప్రమాదాలే

మండల పరిధిలోని సారపాకలో అధిక జనాభా ఉండడం వలన వాహన రద్దీ అధికంగా ఉంటుంది.ఈ క్రమంలో పాఠశాలలకు వెళ్లే చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్డు దాటాలంటే భయాందోళన కనిపిస్తోంది. అందుకు ప్రధాన కారణం కర్మాగారానికి సప్లై చేసే ట్రాక్టర్లను మైనర్లు సైతం నడుపుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ట్రాక్టర్లకు కనీసం నెంబర్ ప్లేట్ కూడా ఉండడం లేదన్న ఆరోపణలు లేకపోలేదు. ఒకవైపు పోలీస్ వ్యవస్థ, రవాణా అధికారులు అరైవ్ – అలైవ్ కార్యక్రమం ద్వారా డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన సదస్సులు చేపడుతున్నప్పటికీ కర్మాగార యాజమాన్యం లాభాలనే పరిగణలోకి తీసుకొని ప్రజల ప్రాణాలను గాలికి వదిలేస్తున్నట్లు తెలుస్తోంది. ఇకనైనా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించాలని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## ఐదు కిలోల ఐఈడీ బాంబు నిర్వీర్యం

(మొదటి పేజీ తరువాయి... )

అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఆర్.కె. బర్మాన్ ల మార్గదర్శకత్వంలో, జిల్లాలో నక్సల్ వ్యతిరేక గస్తీ శోధన కార్యకలాపాలు నిరంతరం జరుగుతున్నాయి. ఈ సందర్భంలో, జనవరి 22, 2026న, బర్సూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని విలేజ్ గుఫా అటవీ ప్రాంతంలో దాచిపెట్టిన ఐ ఈ డి గురించి సమాచారం అందింది. సమాచారం ఆధారంగా భద్రతా దళాలు వెంటనే ఒక వ్యూహాన్ని రూపొందించాయి మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ,విలేజ్ గుఫా చుట్టుపక్కల కొండ అటవీ ప్రాంతంలో భారీ మందుపాతర తొలగింపు ఆపరేషన్ ను ప్రారంభించాయి. ఉమ్మడి శోధన ఆపరేషన్ లో అసిస్టెంట్ కమాండెంట్ హిమాన్షు నేతృత్వంలోని యంగ్ ప్లాటూన్/195 బెటాలియన్, సి ఆర్ పీ ఎఫ్ బాంబు నిర్వీర్య బృందం బర్సూర్ పోలీసు స్టేషన్ నుండి సివిల్ పోలీసులు ఉన్నారు.ఆపరేషన్ కు 195 బెటాలియన్ కమాండెంట్ అనిల్ కుమార్ సింగ్ మొత్తం నాయకత్వం వహించారు. ఆపరేషన్ సమయంలో, మొత్తం ప్రాంతాన్ని క్షుణ్ణంగా శోధించారు అనుమానాస్పద ప్రదేశాలను సాంకేతికంగా పరిశీలించారు. ఈ సోదాల సమయంలో, మావోయిస్టులు వ్యూహాత్మకంగా దాచిపెట్టిన పేలుడు పదార్థాల డంప్ లను భద్రతా దళాలు గుర్తించాయి.సోదాల సమయంలో, డిటోనేటర్ తో కూడిన డైరెక్షనల్ పైప్ బాంబు సుమారు 5 కిలోల బరువు దాదాపు 15 మీటర్ల వైర్ కలిగిన ప్రెషర్ కుక్కర్ ఐ ఈ డి ని సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలను భద్రతా దళాలకు హాని కలిగించడానికి ఆ ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తున్న సిబ్బందిని లక్ష్యంగా చేసుకోవడానికి ఉపయోగించాలని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. స్వాధీనం చేసుకున్న అన్ని పేలుడు పదార్థాలను సి ఆర్ పీ ఎఫ్ యొక్క బాంబు డిస్పోజల్ స్క్వాడ్ (బి డి డి ఎస్ ) సూచించిన ప్రామాణిక ఆపరేటింగ్ విధానం (ఎస్ ఓ పీ ) ప్రకారం అక్కడికక్కడే సురక్షితంగా నిర్వీర్యం చేసింది.విజయవంతమైన మందుపాతర తొలగింపు ఆపరేషన్ భద్రతా దళాలకే కాకుండా సమీపంలోని గ్రామస్తులు పౌరులకు కూడా ప్రాణనష్టం ఆస్తి నష్టాన్ని నివారించింది. బర్సూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతం పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేశారు అని ఏదైనా అనుమానాస్పద వస్తువు లేదా కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.



# వరి పొలాల్లో కాలువలు వద్దు - చెరువులకు లింకు కాలువ ఇవ్వాలి

- సాగుభూములు కాపాడుతూ సంప్రదాయ చెరువుల వ్యవస్థను బలోపేతం చేయాలని రాజపురం రైతుల డిమాండ్



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 27, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని రాజపురం గ్రామంలో ప్రతిపాదించిన లింకు కాలువల వల్ల తమ సాగుభూములు కోల్పోతున్నామని చిన్న సన్నకారు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్టి ఏకరం, రెండు ఎకరాల భూములు సంపాదించుకున్న తమ భూముల మధ్యగా అనవసర కాలువలు తీసి రైతులను భూమిలేని నిర్వాసితులుగా మార్చే పరిస్థితి ఏర్పడుతోందని వారు వాపోయారు.నర్సాపురం (రాజపురం) గ్రామ రెవెన్యూ పరిధిలో సీతారామ కెనాల్‌కు అనుసంధానంగా 11ఆర్–ఆర్.యం–1 లింకు కాలువను రాజపురం పెద్దమ్మ చెరువు సమీపంలో మెయిన్ కెనాల్ నుంచి మర్రిగూడెం వాగు వైపు నరేడ్ల రంగారెడ్డి పొలం వరకు సుమారు 30 మీటర్ల వెడల్పుతో తీసుకువెళ్లడం వల్ల అనేక మంది రైతులు తమ భూములు కోల్పోతున్నామని తెలిపారు. ఈ కాలువ వరి పొలాల మధ్యగా వెళ్లడంతో సాగుభూములు ముక్కలై పంట సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.దీనికి నిరసనగా సోమవారం రైతులు వరి పొలాల్లో జెండాలు పాతి తమ నిరసనను వ్యక్తం చేశారు. అలాగే మద్దుకూరు చెరువు వైపు వెళ్లే మరో లింకు కాలువను కూడా వెంటనే నిలిపివేయాలని కోరుతూ బుధవారం కొత్తగూడెం ఇరిగేషన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అర్జున్‌కు రైతులు వినతిపత్రం అందజేశారు.రాజపురం గ్రామంలో రాముడు చెరువు, పెద్దమ్మ చెరువు అనే రెండు ప్రధాన చెరువులు ఉండగా, గత 70 సంవత్సరాలుగా ఈ చెరువుల నీటితో గ్రామ రైతులు వరి పంటలు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ చెరువులు నిండుగా నీరు ఉంటే వరి పంటలకు ఎలాంటి నీటి కొరత ఉండదని, అలాంటి పరిస్థితుల్లో వరి పొలాల మధ్య లింకు కాలువలు తీసే అవసరం లేదని రైతులు స్పష్టం చేశారు.వరి పొలాల మధ్యగా లింకు కాలువలు తీసే బదులు నేరుగా చెరువులకు లింకు కాలువలు ఇస్తే సాగుభూములు కాపాడబడతాయని, ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని, భూ నష్ట పరిహార వ్యయం కూడా తప్పుతుందని రైతులు పేర్కొన్నారు. వెంటనే ఈ పిల్ల కాలువలను నిలిపివేసి చెరువులకు లింకు కాలువలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు బోధ కృష్ణారెడ్డి, బన్నె ఏసుబాబు, జగదీష్, కంచు ప్రసాద్, బొమ్మ కంటి అరుణ, సుబ్బారావు, సంజీవ్ రెడ్డి, కేశవరెడ్డి, నాగేశ్వరావు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల తహసీల్దార్ మణిదర్

- ఆవిష్కరణకు హాజరైన మండల విలేకరులు



**అశ్వాపురం, జనవరి 27 ప్రజాజ్యోతి :** ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల రెవిన్యూ ఆఫీసర్ మణిధర్ ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మణిదర్ మాట్లాడుతూ సమాజంలో తనకంటూ గుర్తింపు వేసుకుంటూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజల్లో తను కంటూ అమూల్యమైన స్పందన పొందుతూ ప్రజలలో దూసుకెళ్తోంది. అక్రమార్కుల గుండెల్లో రైలు పరిగెత్తిస్తూ ప్రత్యేక కథనాలతో పాఠకుల్లో ఆదరణ సంపాదించిన పత్రిక ప్రజాజ్యోతిపత్రిక తహసిల్దార్ మనిదర్ అన్నారు. అతి తక్కువ కాలంలోనే సంపాదించుకున్న పత్రిక అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మైపతి రాజేశ్వరరావు, ఆకాశం టీవి మేనేజింగ్ డైరెక్టర్ జూపల్లి కిరణ్, సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పగడాల రామిరెడ్డి, సహాయ కార్యదర్శులు గద్దల ఏడుకొండలు, కె.వి.రెడ్డి, దేవేందర్, మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్, ప్రజా సాక్షి రిపోర్టర్ చలపతి,ప్రజా జ్యోతి దినపత్రిక రిపోర్టర్ మురళి, మన తెలంగాణ రిపోర్టర్ రాజేందర్, ప్రజా పక్షం రిపోర్టర్ గోపి,తదితరులు పాల్గొన్నారు.

## రగ్బీ పోటీలకు తాటి ప్రవళిక ఎంపిక



**ఇల్లందు, జనవరి 27, ప్రజాజ్యోతి:** ఇల్లందులోని సుదిమళ్ల టీజీటీడబ్ల్యూఆర్ఎస్ (గర్ల్స్ ) పాఠశాలకు చెందిన విద్యార్థిని తాటి ప్రవళిక గర్ల్స్ అండర్ –19 రగ్బీ విభాగంలో న్యూఢిల్లీలో జనవరి 30 నుండి ఫిబ్రవరి 3 వరకు నిర్వహించనున్న 69వ జాతీయ పాఠశాలల క్రీడా పోటీలు (నేషనల్ స్కూల్ గేమ్స్ ) లకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో తాటి ప్రవళిక ప్రతిభను చాటడం జిల్లాకే గర్వకారణమన్నారు. జాతీయ పోటిల్లో ప్రవళిక ఉత్తమ ప్రదర్శన చేసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది తాటి ప్రవళికను అభినందించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## మేడారంకు ఫుల్ బస్సులు

- భక్తులకు ఇబ్బందులు కలగవద్దని సూచనలు



**ఇల్లందు, జనవరి 27, ప్రజాజ్యోతి:** మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు టిజిఎస్ఆర్టిసి ఆధ్వర్యంలో ఫుల్ బస్సులను ఏర్పాటు చేశారు. మేడారం వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇల్లందు బస్టాండు వద్ద మేడారం జాతర పాయింట్ ను మంగళవారం టిజిఎస్ఆర్టిసి ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ సందర్శించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. సుమారుగా 2000 మందికి పైగా భక్తులు మేడారం వెళ్లినట్లు తెలిపారు.

## జూనియర్ అసిస్టెంట్ షేక్ మీరా సాహెబ్ కు ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగి ప్రశంసాపత్రం

- మంగళవారం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘన సత్కారం

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 27, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున జూనియర్ అసిస్టెంట్ షేక్ మీరా సాహెబ్ కు ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగిగా ప్రశంసాపత్రం అందజేశారు. 77వ గణతంత్ర దినోతవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల ద్వారా ఈ గుర్తింపు లభించింది. పాఠశాల సిబ్బంది పూలమాలతో, శాలువాతో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ అన్నారు, కష్టపడి పనిచేసే ఉద్యోగులకు ఇలాంటి గుర్తింపులు ప్రోత్సాహాన్ని ఇస్తాయని.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గుత్తెన శంకర్ మహదేవన్, సునందా రెడ్డి, శాంతకుమారి, రాజ్యలక్ష్మి , బి. వెంకటేశ్వర రావు, బాలు, వసంత, ప్రమీల రాణి, సుశీల, పద్మ, మోతీలాల్, జయ రాం, ప్రసాద్, శ్రీనివాస రావు, శిరీష, ఖాసీం ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## అవకతవకలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలి



**టేకులపల్లి,జనవరి 27, ప్రజాజ్యోతి:** మండలంలోని సులానగర్ గ్రామపంచాయతిలో నేర చరితులు, అభియోగాలు ఉన్న అభ్యర్థులు 2వ సాధారణ ఎన్నికల్లో నామినేషన్ల అవకతవకలకు పాల్పడి విజయం సాధించిన అభ్యర్థులపై కేసులు నమోదు చేయాలని తెలంగాణా బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డ్ గ్రహీత ప్రముఖ సంఘ సంస్కర్త నరసింగం చరణ్ కుమార్ కోరారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్టేజ్ –1తో కుమ్మక్కై తమ నామినేషన్ పత్రాలలో ఎలాంటి కేసులు లేవని, వారిపై ఉన్న కేసు వివరాలను బహిర్గతం చేయకుండా ఎన్నికలలో పోటికి అర్హత సాధించి అక్రమ విజయం సాధించినారని ఆరోపించారు. ఇదే విషయమై తగు అభ్యర్థుల నేర చరితకు సంబంధిత ఆధారాలతో టేకులపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్, సంబంధిత పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు పలుమార్లు పిర్యాదులు చేసినప్పటికి నేటివరకు ఎలాంటి కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. సర్వోన్నత న్యాయ స్థానం సూచనలు పరిగణలోకి తీసుకొని వెంటనే నేరస్తులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## మేడారం జాతరకు అందుబాటులో బస్సులు







**చర్ల, జనవరి 27:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం చర్ల నుంచి 28 ,29 ,30 ,31, తేదీల్లో జరగబోయే మేడారం జాతరకు ప్రత్యేక బస్సు సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా సత్తుపల్లి డిపో వారు ఏర్పాటుచేసిన బస్సులు అందుబాటులోకి వచ్చాయని మేడారం బస్సుల స్పెషల్ ఇంచార్జి ఎన్ నరేష్,సి హెచ్ కృష్ణయ్య తెలిపారు. ప్రతిరోజు ఉదయం చర్ల నుండి నాలుగు గంటలనుండి మేడారం బస్సులు 24 గంటలు అందుబాటులో ఉంటాయని పెద్దలకు 250 టికెట్ పిల్లలకు 130 రూపాయల టిక్కెట్టు అని మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉన్నదని అన్నారు. ప్రస్తుతానికి ఐదు బస్సు సర్వీసులు నడుపుతున్నామని ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని బస్సులు పెంచే అవకాశం ఉన్నదని అన్నారు. కావున మేడారం జాతరకు వెళ్లే భక్తులు సత్తుపల్లి డిపో వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను ఉపయోగించుకోవాలని ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని అందుబాటులో 24 గంటలు బస్సు సర్వీసులు నడుపుతున్నామని జనవరి 31వరకు ఈ సర్వీసులు ఉంటాయని అన్నారు .

## 25 కేవి ట్రాన్స్ ఫార్మర్ కాపర్ వైర్ చోరీ



**టేకులపల్లి,జనవరి27,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని పెట్రాంచెలక సమీపంలో గల 25 కె.వి ట్రాన్స్ ఫార్మర్ కాపర్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. గ్రామ సమీప చేనులో 25 కె.వి ట్రాన్స్ ఫార్మర్ ఉంది. సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్ ఫార్మర్ను పగులగొట్టి అందులోని కాపర్ వైర్ ను చోరీ చేశారు. ఈ ఘటనపై టేకులపల్లి ఏఈఈ హాట్కర్ దేవా బోడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవలే ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సమీపంలో కూడా ట్రాన్స్ ఫార్మర్ కాపర్ వైర్ ను దొంగలు అపహరించుకుపోయారు. కాపర్ వైర్ దుండగులను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

## క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్ యొక్క ప్రధాన ప్రయోజనాలు



క్యారెట్, బీట్ రూట్ జ్యూస్పోషకాల గని. ఇది రోగనిరోధక శక్తిని పెంచడం, రక్తాన్ని శుద్ధి చేయడం, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మరియు చర్మాన్ని కాంతివంతంగా చేయడంలో సహాయపడుతుంది. ఈ జ్యూస్ కాలేయాన్ని నిర్విషీకరణ చేస్తుంది, రక్తపోటును తగ్గిస్తుంది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల అత్యధిక ప్రయోజనాలు పొందుతారు.

**క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్ యొక్క ప్రధాన ప్రయోజనాలు:**

**రక్తహీనత నివారణ :** బీట్‌రూట్‌లో ఐరన్, ఫోలేట్ మరియు క్యారెట్‌లో విటమిన్ ఎ, కె పుష్కలంగా ఉన్నాయి, ఇవి రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచడంలో సహాయపడతాయి.

**గుండె ఆరోగ్యం & రక్తపోటు:** ఈ జ్యూస్‌లో ఉండే సహజ నైట్రేట్లు రక్త నాళాలను సడలించి, రక్త ప్రవాహాన్ని మెరుగుపరిచి, రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి.

**చర్మ సౌందర్యం :** యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ల సమృద్ధి వల్ల, ఈ జ్యూస్ మచ్చలు, మొటిమలను తగ్గించి, చర్మాన్ని కాంతివంతంగా, యవ్వనంగా ఉంచుతుంది.

**కాలేయ నిర్విషీకరణ :** కాలేయాన్ని శుభ్రపరచడంలో మరియు శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడంలో ఈ జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుంది.

**రోగనిరోధక శక్తి :** విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల, ఇది జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది.

**జీర్ణక్రియ మెరుగుదల:** దీనిలోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

**శక్తిని పెంచుతుంది:** వ్యాయామానికి 30–45 నిమిషాల ముందు ఈ జ్యూస్ తాగడం వల్ల స్టామినా పెరుగుతుంది, అలసట తగ్గుతుంది.

**జ్యూస్ తయారుచేసే విధానం:**

తాజా క్యారెట్, బీట్‌రూట్‌లను కడిగి, పైన తొక్క తీసి చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి.వాటిని జ్యూసర్‌లో వేసి జ్యూస్ తీయాలి.రుచి కోసం కొద్దిగా నిమ్మరసం, అల్లం లేదా పుదీనా ఆకులు జోడించవచ్చు.వడకట్టకుండా తాగడం వల్ల ఫైబర్ అందుతుంది.

**ముఖ్య గమనిక:** ఈ జ్యూస్ రోజుకు ఒక గ్లాసు (సుమారు 200 ml) తీసుకోవడం మంచిది. దీనిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల గరిష్ట ఫలితాలు ఉంటాయి.

**క్యారెట్ బీట్ రూట్ రసం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి?**

క్యారెట్ బీట్‌రూట్ జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు మరియు మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి, ఇవి గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి మరియు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది మరియు సహజంగా శక్తి స్థాయిలను పెంచుతుంది.

**క్యారెట్ రసం ప్రయోజనాలు?**

క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రాథమిక ప్రయోజనాలు మెరుగైన దృష్టి ఆరోగ్యం, మెరుగైన రోగనిరోధక పనితీరు మరియు మెరిసే చర్మం . సాంద్రీకృత పోషకాలు హృదయ ఆరోగ్యం మరియు కాలేయ పనితీరుకు మద్దతు ఇస్తాయి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.

**బీట్ రూట్ జ్యూస్ ఎప్పుడు తాగాలి?**

బీట్ రూట్ జ్యూస్‌ను సాధారణంగా ఉదయం సేవిస్తే మంచిది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. శరీరానికి పోషకాలు లభిస్తాయి.

**బీట్‌రూట్ అంటే తెలుగులో ఏమిటి?**

బీటు దుంప పుష్పించే మొక్కలలో ద్విదళబీజాలకు చెందిన ఒక రకమైన మొక్క. ఇది చెనోపోడియేసి కుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయ నామం బీటా వల్గారిస్. వీనిని వేరు రూపాంతరంగా పెరిగే దుంపల కోసం పెంచుతారు.





# ఏరియా అధికారులు అభినందన కార్యక్రమం

- జీఎం ను సన్మానించిన అధికారులు





**కొత్తగూడెం సింగరేణి, జనవరి 27 – ప్రజాజ్యోతి:** సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం గా విధులు నిర్వహిస్తున్న ఎం. షాలేం రాజు గణతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపికై సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా సింగరేణి సెంట్రల్ ఫంక్షన్ ప్రకాశం స్టేడియంలో సన్మానం చేయడం జరిగింది. అందుకుగాను కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనుల / డిపార్ట్మెంట్ విభాగాధిపతులు, అధికారులు అందరూ మంగళవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని జీఎం చాంబర్ లో జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అభినందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీఎండీ మార్గదర్శకత్వంలో ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు, నాణ్యమైన బొగ్గు రవాణా, కార్మికుల భద్రత చర్యల అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు ఈ గుర్తింపు లభించినట్లు తెలియజేశారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి సీ అండ్ ఎండి ఆదేశాల మేరకు ప్రమాదంలో మృతి చెందితే బీమా సౌకర్యం కల్పించే విధంగా ప్రత్యేకంగా దృష్టి సారించి, వారందరికీ ప్రమాద బీమా కల్పించేలా ఖాతాలు తెరిపించడం ప్రశంసనీయం అని, కార్మిక కాలనీల్లో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలు, కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలను విజయవంతంగా నిర్వహించి క్రీడలకు విశేష ప్రోత్సాహం అందించారని, అదే విధంగా ప్రాజెక్టుల వల్ల ప్రభావితమైన ప్రాంతాల్లోనూ పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు. ఈ అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ఎం. షాలేం రాజును ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారని వారు ప్రతి ఒక్కరికి వారు మార్గదర్శకం అని అందరూ వారి మాదిరిగా పనిచేసే సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత మెరుగు పరచడంలో కృషి చేయాలని అన్నారు. సందర్భంగా ఆయనకు అధికారులందరూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజీఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఏజీఎం (ఫైనాన్స్) ఈ. బీబిస్సా, ఏజీఎం( పర్సనల్ జీ.వి కోటి రెడ్డి, వీకే కోల్ మైన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ నరసింహారావు, ఏరియా రక్షణాధికారి ఎం వెంకటేశ్వర్లు, డిజిఎం (ఐఈడి )ఎన్ యోహాను, డిజిఎం (ఈ &ఎం) లు జై క్రిస్టఫర్, ఐ.వి.ఎస్.బి లక్ష్మణమూర్తి, ఇతర విభాగాధిపతులు అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు అండగా నిలిచిన డాక్టర్ లాస్య

- తండ్రి పనిచేసే కళాశాలకు 15 డ్యూయల్ డెస్క్‌ల వితరణ
- హర్షం వ్యక్తం చేసిన కళాశాల సిబ్బంది, విద్యార్థులు




**ఇల్లందు, జనవరి 27, ప్రజాజ్యోతి:** నేటి తరం యువతకు ఆదర్శంగా నిలుస్తూ తన మొదటి సంపాదనను సామాజిక సేవకు వినియోగించి ఓ వైద్యురాలు తన ఉదారతను చాటుకున్నారు. ఇల్లందు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంగం రామలింగేశ్వరరావు కుమార్తె ఏజీఐ హాస్పిటల్ పేథాలజిస్ట్ డాక్టర్ లాస్య అభిషేక్ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం వినూత్న రీతిలో స్పందించారు. తన మొదటి జీతంతో డాక్టర్ లాస్య సుమారు రూ. 69 వేలు తన తండ్రి పనిచేస్తున్న కళాశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం మంగళవారం 15 డ్యూయల్ డెస్క్‌లను బహుకరించారు. గిరిజన ప్రాంత విద్యార్థులు మెరుగైన వసతులతో విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలనే లక్ష్యంతో ఆమె ఈ నిర్ణయం తీసుకోవడంతో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది అభినందనలు తెలిపారు. సమాజం పట్ల బాధ్యతతో చదువుకున్న చోటే తిరిగి సాయం చేయాలనే డాక్టర్ లాస్య ఆలోచన అభినందనీయం. ఇది తోటి విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో బైరు మల్లీశ్వరి



**టేకులపల్లి,జనవరి 27,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంకొత్త తండా (జి), చంద్రు తండా గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారి బైరు మల్లేశ్వరి పరిశీలించారు. ఎంపిడిఓ తో పని చేస్తున్న కూలీలు మాట్లాడుతూ దినసరి వేతనం రోజుకు రూ 307/– పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త తండ జి.సర్పంచ్ తారాచంద్ , చంద్రు తండా గ్రామ సర్పంచ్ సంతోషి, ఏపీఓ కాళంగి శ్రీనివాస్, కార్యదర్శులు రజిత, కృష్ణచైతన్య, సాంకేతిక సహాయకులు స్వప్న, వెంకటరమణ, క్షేత్ర సహాయకులు బాలాజీ, శిరోమణి మేట్ లు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థితిగతులు, పథకాల అమలుపై శిక్షణ



**టేకులపల్లి, జనవరి 27, ప్రజాజ్యోతి:** మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామాన్ని ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ సెస్, మిలటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ శిక్షణ అధికారులు ఆనంద్ కుమార్,తుషార్ చౌదరి, మహేంద్ర పోర్వాల్, రంజన్ కిషోర్, నీరజ్ కుమార్ శర్మ, సుమిత్ మీనా లు మంగళవారం సందర్శించారు. గ్రామీణ ప్రాంతాల స్థితిగతులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరు, జీవన విధానాలపై ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 28 వరకు గ్రామంలో ప్రతి అంశాన్ని తెలుసుకొని నివేదికలు తయారు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లీశ్వరి,ఎంపీ ఓ గణేష్,గాంధి, ఏపీవో శ్రీనివాస్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సర్పంచ్ బానోత్ పుల్ జంతి, ఉప సర్పంచ్ చేతుల నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్వేత, హౌసింగ్ ఏఈ గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లఖన్,చింతలంక పంచాయతీ కార్యదర్శి రుబీనా, మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సి హెచ్ ఓ పార్వతి, ఏ ఈ ఓ శ్రావణి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.